ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పోటీలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ఐద్వా ఆధ్వర్యంలో భీమనపల్లి కెఎఫ్‌డబ్ల్యూ కాలనీలో శనివారం సంక్రాంతి పోటీలను నిర్వహించారు. ఆటల పోటీలు, మ్యూజికల్ ఛైర్స్, ముగ్గుల పోటీలను ఉత్సాహంగా జరిగాయి. విజేతలకు సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, వ్యవ సాయ సలహా మండలి మండల ఛైర్మన్ మానే శ్రీను, వైసిపి నాయకులు జంపన బాపిరాజు, పేరాబత్తుల వీరబాబు లు బహుమతులు అందజేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి సహ కార్యదర్శి ఆర్.సుశీల, నారాయణమ్మ, బి.మంగాలక్ష్మి, శీలం సరస్వతి, రాధల ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. సింగరాయపాలెంలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు.

బహుమతులు అందిస్తున్న సర్పంచ్ తదితరులు

జోరుగా కోడిపందేలు

గుండాట, పేకాటలకు అనుమతి నిరాకరణ నిరుత్సాహంతో కోడి పందేల నిర్వాహకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న కోడి పందేలు ఈ ఏడాది కూడా ప్రారంభమయ్యాయి. అయితే ఈ సారి కేవలం నిర్వాహకులు కోడి పందేల వరకే పరిమితమయ్యారు. కోడి పందేల వద్ద గుండాట తదితర ఆటలకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో నిర్వాహకులు నిరుత్సాహానికి గురయ్యారు.

అమలాపురం సంక్రాంతి కోడిపందేలు అనేక మలుపులు తిరుగుతూ వచ్చినా ఈ ఏడాది కోడిపందేలు నిర్వాహకులకు నిరుత్సామే మిగిలింది. తరతరాలుగా వస్తున్న కోడిపందాల సంప్రదాయాన్ని కొనసాగించాలని గోదావరి జిల్లాల వారే గాక ప్రజా ప్రతినిధులు కూడా అధికారులుపై ఒత్తిడి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. కోడిపందేల నిర్వహణ ఖర్చులో అధిక శాతం గుండాట ద్వారానే వస్తుంది.వాటికి అనుమతులు లేకపోవడంతో ఈ కోడిపందేలు నీరసంగా సాగుతున్నాయని చెప్పవచ్చు. కోడిపందేలకు భారీగా పెట్టుబడులు పెట్టి ఏర్పాటు చేసిన నిర్వాహకులకు నష్టాలు ఎదుర్కోక తప్పదని చెప్పాలి. పందేల నిర్వాహకులు చాలా మంది వైసిపికి చెందిన వారే కావడంతో పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొందరు సైతం విసుగు చెంది బరులను కొందరు వేయడం కూడా మానేశారు. జిల్లాలో అధిక శాతం గ్రామాల్లో గుండాటలు లేని కోడిపందాలు జరుగుతున్నాయి. **కపిలేశ్వరపురం** మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. కోడిపందేలకు ప్రభుత్వ అనుమతి లేకున్నప్పటికీ మండలంలోని కేదార్ లంక, కపిలేశ్వరపురం, వెదురుమూడి, గ్రామాల్లో నిర్వాహకులు విచ్చలవిడిగా కోడిపందేలు నిర్వహించారు. కేదార్లంక గ్రామ సర్పంచ్ వి. వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు వెట్క. నాగేశ్వరరావు లు దగ్గరుండి కోడిపందేలు జరిపారు. **ఆత్రేయపురం** సంక్రాంతిని పురస్కరించుకుని ఎటువంటి అనుమతులు లేకుండా బొబ్బర్లంకలో గ్రామంలో గుండాట నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ శనివారం తన సిబ్బందితో దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు అదుపులో తీసుకుని వారి వద్ద రూ.1,150 నగదు స్వాధీనం చేసుకుని గుండాటకు ఉపయోగించే సామగ్రిని స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. **కాట్రేనికోన** ప్రతిఏటా సంక్రాంతి పండుగకు నిర్వహించే సంప్రదాయ కోడి పందేలు కాట్రేనికోన మండలంలో గెద్దనపల్లి, లచ్చిరాజు చెరువు, వేట్లపాలెం, మొక్కలతిప్ప, చెయ్యేరు గ్రామాల్లో నిర్వహించారు. పోలీసులు కోడి పందేలు మినహా గుండాట, పేకాటలను ఎక్కడా జరగనివ్వలేదు. గెద్దనపల్లి, చెయ్యేరులలో గుండాట నిర్వహణకు ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ పోలీసులు అనుమతులు లేవని తేల్చి చెప్పడంతో సుదూర ప్రాంతాలలైన విశాఖ జిల్లా అనకాపల్లి నుంచి వచ్చిన గుండాట నిర్వాహకులు శనివారం మధ్యాహ్నం వరకు ఎదురు చూశారు. చేసేదేమి లేకపోవడంతో వారు ఉసూరుమంటూ వెనుతిరిగారు. సంప్రదాయ కోడి పందాలు మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ కోడి పందాల బరుల వద్ద ఏవిధమైన జూద కార్యక్రమాలు జరుగుకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసారు. గెద్దనపల్లి, లచ్చిరాజు చెరువులోని బరుల వద్ద ఆది, సోమవారం పందేలు నిలుపు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. **ఆలమూరు** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో చెముడులంక, బడుగువానిలంక, చొప్పెల్ల, చింతలూరు, జొన్నాడల్లో గుండాటలు లేని కోడిపందేలు జరుగుతున్నాయి. అయితే గుండాటకు కేటాయించిన స్థలాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.

కపిలేశ్వరపురం మండలంలోని కేదార్లంకలో కోడిపందేలు నిర్వహిస్తున్న సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు నాగేశ్వరరావు

గెద్దనపల్లిలో కోడిపందేలు

'ఎన్ని కేసులైనా పెట్టుకోండి'

రావులపాలెం కోనసీమ జిల్లా రావులపాలెంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి... కోడి పందేలు నిర్వహిస్తున్నారు. వీటిని తిలకించేందుకు, పందేల్లో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ క్రమంలో.. సమాచారం అందుకున్న పోలీసులు.. నిర్వహణను అడ్డుకునేందుకు రావులపాలెం వచ్చారు. కోడి పందేల నిర్వహణ చట్ట విరుద్ధమని, నిలిపివేయాలని ఆదేశించగా.. అక్కడే ఉన్న కొత్తపేట వైసిపి ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పోలీసులపై మండిపడ్డారు. పందేల నిర్వహణను ఆపే ప్రసక్తే లేదని.. ఎన్ని కేసులు అయిన పెట్టుకోండి అంటూ పోలీసుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రైవేటు స్థలమని.. ఇక్కడ మీకేం పని అంటూ సీరియస్ అయ్యారు.

సాంప్రదాయ క్రీడలునిర్వహించుకోవాలి

మండపేట మండపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపుంత మారెడుబాక శివారు ప్రాంతాల్లో జరుగుతున్న సాంప్రదాయ క్రీడలను రామచంద్రపురం డీఎస్పీ బాల చంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి మూడు రోజులూ సంప్రదాయ బద్దంగా ఆటలు నిర్వహించుకోవాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలైన గుండాట పేకాట తదితర కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఇరగంట సిబ్బంది ఉన్నారు.

జిఒ నెం.1 కాపీల దగ్ధం

ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జిఒనెం.1పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తంమైంది. కొద్ది రోజుల నుంచి ప్రతిపక్షాలు జిఒ నెం.1ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆందోళన చేస్తున్నాయి. దీనిలో భాగంగా శనివారం టిడిపి నాయకులు జిఒ నెం.1 ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తంచేశారు.

రామచంద్రపురం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1ని రద్దు చేయాలని కోరుతూ జిఒ పత్రాలను భోగి మంటల్లో వేసి వామ పక్షాల నేతలు నిరసన తెలియ చేశారు. నిరసన ఉద్దేశించి గోపాల్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అతి దుర్మార్గంగా కాల రాస్తోందన్నారు. హైకోర్టు జిఒ 1ని సస్పెండ్ చేసిందని ఇప్పటికైనా ప్రభుత్వం జిఒ పూర్తిగా వెనక్కి తీసుకోవాలని అన్నారు. సిపిఎం నాయకులు నూకల బలరాం మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పై నిరసన తెలియజేసే హక్కు ఉందన్నారు. సిపిఎంఎల్ నాయకులు సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జిఒను వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజలను ఐక్యం చేసి పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెద్దింశెట్టి రాము, బాజీ. ఆర్. సత్యనారాయణ, సత్తిబాబు, ఆర్ఎస్ నారాయణ, కృష్ణ పాల్గొన్నారు. అదే విధంగా టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జిఒ 1 కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**మండపేట** స్థానిక ఎమ్ఎల్ఎ క్యాంప్ కార్యాలయం వద్ద వేసిన భోగిమంటలో వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒ నెం.1 కాపీల ప్రతులను శనివారం ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఎ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకే ఇటువంటి విధానాలను ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గడి రాంబాబు, కొప్పిశెట్టి వాసు, జొన్నపల్లి సూర్యారావు, కాళ్ళకూరి శ్రీనివాస్, మచ్చ నాగు, పాలచర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** తెలుగువారందరూ ఎంతో సాంప్రదాయంగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ ప్రస్తుత ముఖ్యమంత్రి అసమర్థ పాలనతో వెలవెలబోయిందని, అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులలో వుండటమే ఇందుకు కారణమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరావు విమర్శించారు. మండల పరిధిలోని వాడపాలెంలో భోగి మంటల కార్యక్రమంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్.1 కాపీలను భోగి మంటల్లో వేశారు. సంక్రాంతిని వేడుకలా జరిపే రైతులు నేడు సిఎం జగన్ పాలనలో కన్నీరు పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ త్సామా బాబు, మాజీ సర్పంచ్ బండారు బులితాత, గుత్తుల ధనరాజు, గానిశెట్టి వీరేశ్, కడియం చిన్నా, కోలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈకార్యక్రమాలు జరిగినవి.

రామచంద్రపురంలో కాపీలు దగ్ధంచేస్తున్న సిపిఎం నేతలు

మండపేట ఎమ్ఎల్ఎ ఆధ్వర్యంలో..

వాడపాలెంలో టిడిపి నేతల ఆధ్వర్యంలో..

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న మంత్రి వేణు

పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి -రామచంద్రపురం

పారిశుధ్య కార్మికులకు ప్రశంసనీయమనిరాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన పట్టణంలోని పారిశుధ్య కార్మికులను సన్మానించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పారిశుధ్య కార్మికులకు దుశ్శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులు ఎంతో విలువైన వారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాసరావు, టేకుమూడి సత్యనారాయణ. వాసంశెట్టి శ్యామ్, బత్తుల అప్పారావు, పంపన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ ప్రభవిల్లేలా..

జగ్గన్నతోటలో ప్రభల తీర్థానికి తరలివచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి - అంబాజీపేట

కోనసీమలో పైరు పచ్చని తివాచీలంటి వరిచేలు స్వాగతించే కొబ్బరి చెట్ల నడుమ నేలకు దొగొచ్చిన ఇంద్ర ధనస్సులా ప్రభల తీర్థాలు సాగుతాయి. సంక్రాంతి ప్రభల తీర్థాలకు కోన సీమ ముఖ్య వేదిక అయినప్పటికీ అంబాజీపేట మండలంలో జగ్గన్నతోట, వాకలగరువులో జరిగే ప్రభల తీర్థాలు రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థం

అంబాజీపేటలో మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ప్రభల తీర్థానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. కోనసీమలో జరిగే ప్రభల ఉత్సవాలలో అతి పెద్దది ఇది. ఒక్కడ ఏకాదశ రుద్రులు లోక కళ్యాణార్థం కొలువు తీరుతాయని ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. స్థానికంగా ఉన్న భోగేశ్వర స్వామి ఆలయంలోని రాగి శాసనాన్ని బట్టి చరిత్రాత్మక ప్రాముఖ్యత కలిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఎలాంటి గుడి, గోపురము లేకుండా ఏడు ఎకరాల కొబ్బరితోటలో తీర్థం నిర్వహిస్తారు. ఏకాదశ రుద్రులు

వన్నె తగ్గని ప్రభల తీర్థం

కొలువుదీరేది దేశం మొత్తంగా జగ్గన్నతోట ఒక్కటేనని చెబుతారు. పూర్వం పెద్దాపురం సంస్థానాదీశులైన రాజవస్తాయి జగన్నాథ మహారాజు (జగ్గన్న) ప్రభల తీర్థానికి వచ్చి ఏకాదశ రుద్రులను దర్శించుకుని ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కషి చేశారని చెపుతూఉంటారు. అప్పటి నుంచి ఈ ప్రాంతాన్ని జగ్గన్నతోటగా పిలుస్తారని చరిత్ర ఆధారాల బట్టి తెలుస్తోంది.

సుందరం. ఆహ్లాదకరం..

మొసలపల్లిలో భోగేశ్వరస్వామి పిలుపు మేరకు గంగలకుర్రు అగ్రహారంలో వీరేశ్వరస్వామి, గంగలకుర్రులో చెన్నమల్లేశ్వర స్వామి ప్రభలు వరి చేల నుంచి అప్పర కౌశిక్ ను దాటుకుంటూ వచ్చే సుందర దశ్యాలను చూసేందుకే రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా పోటీ పడుతుంటారు. మేనకేశ్వరస్వామి(కె.పెదపూడి), వ్యాఘేశ్వర స్వామి(వ్యాఘేశ్వరం), ఆనంద రామేశ్వరస్వామి(ఇరుసుమండ), కాశీ విశ్వేశ్వస్వామి(వక్కలంక), చెన్న మల్లేశ్వరస్వామి(నేదునూరు), రాఘవేశ్వరస్వామి(ముక్కామల), మల్లేశ్వరస్వామి (పాలగుమ్మి), అభినవ వ్యాఘేశ్వర స్వామి(పుల్లేటికుర్రు) గ్రామాల నుంచి ఇలా 11 ప్రభలు కొలువుతీరే తీర్థాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున తరలొస్తారు. అన్ని ప్రభల కంటే ముందుగా మొసలపల్లి ప్రభ కొలువుతీరి ఆహ్వానం పలుకుతుంది.

ఉభయ రాష్ట్రాల్లో ఎత్తైనవి వాకలగరువు, తొండవరం ప్రభలు

సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే ప్రభలలో వాకలగరువు, తొండవరం ప్రభలు గుర్తింపు పొందాయి. వాకలగరువు రావిచెట్టు సెంటర్ లో వాకలగరువు 58 అడుగులు, తొండవరం 56, గున్నేపల్లి 36 అడుగుల ఎత్తు ప్రభలు ఉంటాయి.వీటిని 20 మంది భక్తి శ్రద్దలతో మూడు రోజుల ముందు నుంచి తయారయచేసి ముస్తాబు చేస్తారు. వీటిని సుమారు 50 మంది పైగా కొబ్బరి తోటల్లో నుంచి తీర్థం స్థలానికి వెళ్లి కొలువుంచుతారు.

గణతంత్ర వేడుకలో ఏకాదశి రుద్రుల ప్రభల శకటం

దేశ రాజధాని డిల్లీ లో ఈనెల 26 న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌కు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జగ్గన్నతోట ఏకాదశి రుద్రుల ప్రభల శకటం ఎంపికైంది. ఏకాదశి రుద్రుల చరిత్ర ప్రతిబింబించేలా శకటాన్ని రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. గత ఏడాది గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రుల చరిత్ర వివరిస్తూ రాష్ట్రపతి కి లేఖ పంపారు. ప్రభల ఉత్సవంపై వారు రాసిన లేఖకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో గ్రామీణ ప్రాంతాలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని అభినందించారు.

తొండవరం ప్రభ

వాకలగరువు ప్రభ

మా పెద్దలు నేర్పిన ప్రభల తయారీని కొనసాగిస్తున్నాం

పూర్వం నుంచి ప్రభల తయారు చేస్తున్నాం. 50 ఏళ్ళ క్రితం, పెద్దలు, తాతలు నేర్పిన ప్రభ తయారీని 15 ఏళ్ళ నుంచి చేస్తున్నాం.భోగి ముందు రోజున స్నానం చేసి ప్రభ తయారు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ప్రభ తయారు చేసే సమయంలో నియమ నిష్టలతో చేపట్టడం ప్రభ అందంగా ముస్తాబు అయ్యేలా తెల్లటి, రంగు,రంగుల క్లాత్ తో తయారు చేయడంతో ప్రభ చూపరులను ఆకట్టుకుంటుంది .- పైడికొండల శ్రీనివాసరావు, వాకలగరువు

కార్యక్రమంలో పాల్గొన్న యాత్రికులు

వైభవంగా గోదారంగనాథుని కల్యాణం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోదారంగనాథుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్య వచనం, తలంబ్రాలు యజ్ఞోపవేద ధారణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. యువతీ యువకులు వివాహం త్వరగా అవుతుందని నానుడితో వందలాదిమంది పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇ ఒ ముదునూరు సత్యనారాయణ రాజు పట్టు వస్త్రాలు అందించారు

ఆలయంలో హైకోర్టు జడ్జి చక్రవర్తి దంపతులు

భీమేశ్వరుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి -రామచంద్రపురం

ప్రసిద్ధ పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బివిఎల్ఎన్.చక్రవర్తి కుటుంబ సమేతంగా శనివారం దర్శించున్నారు. వీరు భీమేశ్వర స్వామికి, మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి తారకేశ్వరరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు.

ఆకట్టుకున్న చిన్నారి గీతా పారాయణ

ప్రజాశక్తి - ఆలమూరు

మడికిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారి భగవద్గీత పారాయణ అందరినీ ఆకట్టుకుంది. ఈదల రమేష్ చౌదరి ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భీమవరానికి చెందిన బొలిశెట్టి రామకృష్ణ, దేవి ల కుమార్తె చేతన భగవద్గీత పారాయణ చేసింది. చిన్నారిని పలువురు అభినందించారు. చేతన రెండవ తరగతి చదువుతోంది.

కార్టూన్ 'నిజం'

అవును నోటికి ఎలాగూ మన మంత్రులూ, నాయకులూ ఉన్నారు కద్సార్...!!!

కార్యక్రమంలో పాల్గొన్న వేమన విశ్వకవి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు

డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకారం

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివద్ధికి సహకరిస్తామని, ఈ కళాశాల్లో చదువుకోవడం తద్వారా వివిధ రంగాలలో స్థిరపడటం తమ అదష్టంగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు అన్నారు. శనివారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. అరుణ్ కుమార్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగినది 1979 నుంచి 2022 సంవత్సరం మధ్యలో చదివినటువంటి పూర్వ విద్యార్థులంతా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు తాత్కాలికంగా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అయ్యగారి ప్రసాద్, సెక్రటరీగా డిఎండి ప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా తనికెళ్ల శాస్త్రి , వైస్ ప్రెసిడెంటుగా ఎం,రమణ, ఇతర సభ్యులను కూడా నియమించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.నాగేశ్వ రరావు, టి.రమాదేవి పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు కళాశాలలో భోగి మంటలు వేసి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు

ఘనంగా భోగి పండుగ

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భోగి మంటలు వేశారు. చిన్నా, పెద్దా అంతా భోగి మంటల వద్ద సందడి చేశారు. భోగి విశిష్టతను తెలుపుతూ ప్రతి ఇంటి ముందు అందమైన ముగ్గులు వేశారు. చిన్నారులకు భోగిపండ్లు పోశారు.

కపిలేశ్వరపురం కపిలేశ్వరపురం మండలంలో శనివారం భోగభాగ్యాల భోగి పండగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి పల్లెలో వీధి వీధికి భోగిమంటలతో పండుగ సందడి నెలకొంది .చిన్నారులు తెల్లవారుజామున అభ్యంగన స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి, భోగి దండలను భోగిమంటల్లో మంటలు వేశారు .ప్రతి ఇంటి ముందు రంగురంగుల రంగవల్లులు పలు ఆకతుల్లో దర్శనమిచ్చాయి. గ్రామాల్లోని ప్రధాన దేవాలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. హరిదాసులు డూడూ బసవన్నలు సందడి చేశారు. మండలంలోని అంగర, పడమర కండ్రిక, కపిలేశ్వరపురం , కోరుమిల్లి, వల్లూరు, టేకి, నేలటూరు, వెదురుమూడి, కాలేరు, వడ్లమూరు, అచ్యుతాపురం తదితర గ్రామాల్లో భోగి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. **కొత్తపేట** తెలుగువారి సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తాయని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. సంక్రాంతి పండుగను తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో బండారు సత్యానందరావు సంక్రాంతి సంబరాలను స్థానిక కాపు కళ్యాణ మండపము నందు శనివారం వేడుకగా జరిపారు. ముగ్గులు, ఆటలు, వంటలు తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బండారు సతీమణి కమలా రాణి చేతుల మీదుగా బహుమతులు అందించారు. కళ్యాణ మండపం నిర్మాణ దాతలకు, సభ్యులకు సత్కారం చేసి జ్ఞాపిక తో పాటు గిఫ్ట్ ను బహుకరించారు. **మండపేట** మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భోగి పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్రికులతో ఆలయాలు కిటకిటలాడాయి. **కాట్రేనికోన** మండలంలో వేకువజాము నుంచే భోగి మంటలు వద్ద చిన్నారులు సందడి చేసారు. ప్రతి ఒక్కరు వేకువజామున స్నానం ఆచరించి, కొత్త బట్టలు ధరించి భోగి పిడకలు, దండను భోగి మంటలో వేశారు.

కపిలేశ్వరపురంలో భోగి దండులు వేసిన దృశ్యం

ఇప్పనపాడులో వేసిన భోగి మంట

కాట్రేనికోనలో భోగి మంటలు వేసిన దృశ్యం

సీఎం జగన్ దంపతులకు వరి ధాన్యం కంకుల గుత్తును అందచేస్తున్న దొరబాబు ఫ్యామిలీ

సీఎం జగన్ దంపతులకు దొరబాబు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దంపతులకు శనివారం ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు కుటుంబం నియోజకవర్గం నుండి రూపొందించిన ప్రత్యేక ధాన్యం కంకులను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ పాల్గొన్న భోగి పండుగ వేడుకల్లో దొరబాబు భార్య పిల్లలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ దంపతులకు దొరబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో తయారు చేసిన నాలుగు వరి ధాన్యం కంకులను గుత్తులను సీఎంకు దొరబాబు అందచేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వీటిని పెద్ద పండిస్తలో పిచ్చుకలు, పక్షులు తినడానికి కట్టి ఉపయోగిస్తారు.

గోదా రంగనాథుల కల్యాణోత్సవం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక కేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథుల కల్యాణాన్ని అర్చకులు ఐండపల్లి శ్రీనివాసాచార్యులు ప్రసంతాచార్యులు ఆధ్వర్యంలో పుల్ల రాము లావణ్య దంపతులతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరద శేషారావు, వరద వెంకట నాగేశ్వర రావు, కారుమూరి కామాక్షి దుర్గ ప్రసాద్, కొత్త గుండ సునీత శ్రీధర్, ఒబిలిశెట్టి కాశీ అన్నపూర్ణ వీరభద్రరావు, కుసుమంచి అచ్యుత నాగమణి సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

బోసును పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ, టిడిపి నాయకులు

పైలబోసుకు టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి -ఏలేశ్వరం

కాకినాడ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి పైలబోస్ గురువారం రాత్రి రాజమండ్రి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి గాయాలు పాలయ్యారు. ఈ మేరకు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ శనివారం బోస్ నివాసానికి చేరుకుని పరామ ర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసు కున్నారు. బోస్ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో స్వస్థ పాల్గొనాలని ఆకాంక్షించారు. బోసును పరామర్శించిన వారిలో బిసి నాయకులు ఏపూరి శ్రీను, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగతా శివన్నారాయణ, ప్రముఖ వైద్యులు మాలకొండయ్య కార్యకర్తలు ఉన్నారు.

రక్షణ గోడలు లేకుండా కూలడానికి సిద్ధంగా ఉన్న మడికి పంట కాలువపై వంతెన

శిథిలావస్థకు చేరిన వంతెన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి, చిలకలపాడు రహదారి లోని మడికి పంట కాలువపై చిలకలపాడు వినాయకుని గుడి వద్ద ఉన్న వంతెన శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ వంతెన నిర్మించి సుమారు 50 ఏళ్లు పైబడి కావడంతో పాటు ఇరువైపుల రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉంది. అప్పటినుండి ఇరిగేషన్ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. అలాగే ఈ వంతెనకు ఎటువంటి రక్షణ గోడలు లేనందున ఆదమరచి వెళితే ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. ఏదైనా భారీ వాహనం ప్రయాణిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. సిమెంట్ బల్ల శిథిలమై ముక్కలుగా విరిగిపోయి ప్రమాదాన్ని పొంచిఉంది. ఈ వంతెనను దాటి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఎవరు ప్రయాణించవద్దని స్థానికులు చెబుతున్నారు. ఒకవేళ పొరపాటున వెళ్లి జారిపడితే ప్రమాదానికి గురికాక తప్పదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..

ప్రయాణికులు కూర్చునే స్థలంలో మద్యం సీసాలు

అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా కోటిపల్లి రేవు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఒకవైపు పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమేశ్వరాలయం, మరోవైపు కోనసీమ వెళ్లేందుకు గోదావరిపై కలిగి ఉన్న కోటిపల్లి రేవు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇక్కడ సాయంత్రం నిత్యం మందుబాబులు మద్యం సీసాలు సేవించి అక్కడే వదిలివేయడంతో మొత్తం రేవు పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. తాగిన మందు సీసాలు, సిగరెట్ ప్యాకెట్లు ఖాళీ కవర్లు రేవులో పడవేసి వెళ్లడంతో రేవు పరిసరాలన్నీ చెత్తతో నిండిపోయి ప్రయాణికులకు, పుణ్య స్నానాలకు వచ్చే యాత్రికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. రేవులో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

గోదారి గలగలలు

అప్రజాస్వామిక పోకడలపై పోరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలక పక్షం అప్రజాస్వామిక పోకడలపై ప్రజాస్వామ్య వాదులు పోరుబాట పడుతున్నారు. ప్రజాస్వామ్య రక్షణకు వామపక్షాలతో కలిసి గళం కలిపారు. అధికారపక్షం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలు, పోరాటాల్లో భాగస్వాములవుతున్నారు. రోడ్లపై సభలు, సమావేశాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ1పై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. వామపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రాథమిక హక్కులను సైతం హరిస్తున్న ఈ జిఒపై జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఇప్పటికే దఫ దఫాలుగా ప్రతి పక్షాలు, ప్రజా, కార్మిక, యువజన సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసనలు జరిగాయి. అయినా ప్రభుత్వంలో స్పందన లేకపోవడంతో ఏకంగా జిఒ రద్దు ఉద్యమం ఊపందుకుంది. పండుగ నాడు కూడా ఈ చీకటి జిఒకు వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో జిఒ ప్రతులను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ఉద్యమం మరింత ఉధృతం కునే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో పలుచోట్ల ప్రజలు, యువత స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు.

మరో వైపు రాజమహేంద్రవరంలోని ఎపి పేపర్‌మిల్లు కార్మికుల ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎంఎల్‌ఎ స్థాయి వ్యక్తి సైతం కార్మికులకు అండగా వచ్చి నిలబడిన యాజమాన్యంలో స్పందన కొరవడటం చర్చనీ యాంశమైంది. పేపర్ మిల్లు యాజమాన్య ప్రతినిధితో పాటు ప్రవీణ్ చౌదరి అనే కార్మిక నేత 'పరంపర 2'పేరుతో అక్రమాలకు తెరలేపారు. వీటికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నారు. యాజ మాన్యంలో స్పందన కొరవడింది. యాజమాన్య మొండి వైఖరికి నిరసనగా కార్మికులు ఐక్య కార్యాచరణను రూపొందించుకున్నారు. ఎవిపిది కార్మిక సంఘాలు నాయకులు సమస్యలపై ఒక్కటిగా నిలిచారు. అందులో భాగంగా మూడు రోజ దీక్షలను నిర్వహిస్తున్నారు. భోగినాడు పరంపర నియామక ఉత్తర్వులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. వామపక్షాలతో పాటు టిడిపి, వైసిపి నాయకులు వీరికి మద్దతు తెలిపారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో అధికార యంత్రాంగము రంగంలోకి దిగింది. దీంతో యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయి. కరోనా సమయంలోనూ కార్మికులు సమిష్టి కృషితో సంస్థను లాభాల బాట పట్టించారు. అయితే కార్మికులకు ఇవ్వాల్సిన వేతన ఒప్పందాలను సైతం అమలుకు నోచని వైఖరి పోవటం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది.

పందుగ వేళ పందేల జోరు

కోడి పందేలపై ఉక్కుపాదం మోపుతాం అంటూ పోలీసు అధికారులు చేసిన ప్రకటనలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. ఎప్పటిలాగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు యథేచ్ఛగా జరిగాయి. ఈ పోటీల వెనుక అధికార వైసిపితో పాటు ప్రతిపక్ష టిడిపి నేతలు సైతం కుమ్మక్కు అవటం అసలు రంగును తేటతెల్లం చేసింది. కొన్ని మండలాల్లో పోలీసు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో అవి మరికొన్ని చోట్ల పోలీసులకు బెదిరేది లేదంటూ బహిరంగంగానే విమర్శలు చేయడం ఆయా నేత తీరును దర్పణం పట్టింది. తొలి రోజే రూ.60 కోట్ల వరకూ చేతులు మారినట్లు అంచనా. తొలి దశలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించారు. మైక్ ద్వారా ప్రచారం చేసి కోడి పందేలకు అనుమతులు లేవని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరి కొన్ని చోట్ల బరులు ధ్వంసం చేశారు. ఇంకొన్ని చోట్ల పహారా నిర్వహించారు. తొలి దశలో కఠినంగా వ్యవహరించిన పోలీసు అధికారులు శనివారం తెల్లవారు జామున చేతులెత్తేశారు. దీంతో ఎప్పటి లానే మూడు పందేలు జూదాల వ్యవహారం మొదలైంది.

అన్నవరంలో విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

కాకినాడ రూరల్ తూరంగిలో రెండవ రోజు ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- అన్నవరం

సంక్రాంతి సందర్భంగా పలు గ్రామాల్లో కొంతమంది ఔత్సాహికులు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ లు మహిళల లో చన శక్తి కి దోహదం పడుతున్నాయని స్థానిక ఎ.ఎల్.ఏ పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. అన్నవరం చిన్న రావి చెట్టు వీధిలో చిన్న డిజిటల్ స్టూడియో ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఎంఎల్ఏ పర్వత పూర్ణచంద్రప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.కుమార్ రాజా, మండల ఉపాధ్యక్షుడు దార వెంకటరమణ, ఉప సర్పంచ్ బొప్పిలి వెంకన్న బాబు, ఎంపిటిసి ఆడారి అజయ్ బాబు, వైసిపి నాయకులు కొల్లు బాబూరావు, దడాల సతీష్ డి.సత్యనారాయణ కొండపల్లి అప్పారావు గుల్లా దాను, సోమ గౌరీ శంకర్ పాల్గొన్నారు

రెండవ రోజు తూరంగి లో కొనసాగిన ఆటల పోటీలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

తూరంగి అల్లూరిసీతారామరాజు కోలనీలో రెండవరోజు శనివారం కూడా కొనసాగాయి. ముఖ్యంగా మైండ్ గేమ్స్, పరుగుల పందెం, మ్యూజికల్ ఛైర్స్ జరిగాయి. సాయంత్రం మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈసందర్భంగా చింతపల్లి అప్పారావు, అధ్యక్షత వేదిక నాయకులు చింతపల్లి విజయ మాట్లాడుతూ 15న సాయంత్రం 4 గంటలకు సభ - బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక మంలో కమిటీ సభ్యులు చింతపల్లి శివకుమార్, విజయ కుమార్, శ్రీరమణి, ధర్మతేజ, చందు, బలసాని సూకరాజు, సత్య, దాసరి లత పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వ్యాపారవుత వీధికి చెందిన గొర్లెల రాధాకృష్ణ(24) శనివారం సాయంత్రం మోటార్ బైక్‌పై స్థానిక జగ్గంపేట రహదారిలోని ఎస్‌బిఐకి కాలనీకి వెళుతుండగా ఫైర్ స్టేషన్ సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలైన ప్రత్తిపాడు వెళ్లే రహదారిలో దివిలి వంతెన వద్ద ప్రతి రోజూ తీవ్ర అవస్థలు పడుతున్నామని రేలంగి వెంకట్రావు, మాగాపు నాగు, దేవాడ కృష్ణ, దివిలి, చంద్రమాంపల్లి ఆటో డ్రైవర్లు తెలిపారు. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాధాకృష్ణ ఆక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించి ఎస్ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యం రద్దీ

చంద్రమాంపల్లి- దివిలి సెంటర్లో ట్రాఫిక్ సమస్య

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి-చంద్రమాంపల్లి సెంటర్‌లో ప్రతిరోజు తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామర్లకోట నుంచి

దివిలి- చంద్రమాంపల్లి సెంటర్ లో స్తంభించిన ట్రాఫిక్

18న మహాలక్ష్మి, పాలమ్మ అమ్మవార్ల కుంభాభిషేకం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జి.మేడపాడులో ఈ నెల 18న బుధవారం నుండి శ్రీ మహాలక్ష్మి, పాలమ్మ అమ్మవార్లకు మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల సీనియర్ నాయకులు, ఎంపిసి మాజీ ఛైర్మన్, ఆలయ కమిటీ నాయకులు చింతపల్లి రంగా తెలిపారు. శనివారం అమ్మవార్ల ఆలయంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన మహాలక్ష్మి పాలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ జరిగి 12 సంవత్సరాలు అయిన సంద ర్భంగా ఈ నెల 17న సాయంత్రం రక్షా బంధనం ప్రత్యేక పూజలు, 18 న అమ్మవార్లకు మహా కుంభాభిషేకం, అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు రంగా తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు సిహెచ్ సాయి సుధీర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొల సత్య నారాయణ, గుమ్మడి దేవుడుబాబు, చుండ్రు విశ్వనాథం, జి.శివ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్రయంలు శ్రీకోళ్ళు సీతా శరధ్, W/o. నాగదుర్గ వెంకట సూర్య మాణిక్యం గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు. నా క్రయంలు రామఖండ్రి మునిసిపల్ కార్పొరేషన్, మోరంపూడి రోడ్డు, హనుమాన్ నగర్‌లో ఉన్నటువంటి R.S. No. 375/2B, Subdivision కాలనీ R.S. No. 375/2B14 దాఖలా రీలయెట్ నందు Plot No. 9, 10 దాఖలా 605 చదరపు గజములను పూర్తి హక్కుదారులై ఉన్నారు. సదరు స్థలమునకు సంబంధించిన లింక్ దస్తావేజులు అనగా క్రయ దస్తావేజు తేదీ 28-3-2013, డి.నెం. 2379/2013, పార్టీషన్ దస్తావేజు తేదీ 18-7-2001, డి.నెం. 3922/2001లు తేదీ 11-1-2023 మోరంపూడి నుండి లాలాచెర్వు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజులు గల Hand bag పడిపోయినది. సదరు Hand bag దొరికినవారు ఈక్రింది తెలిపిన వారిని స్వయంగా గాని, ఫోన్ చేసి గాని తెలుపగలరు.
M.SIVA PRASAD
Advocate
Cell: 9441122233
9848266405

In The Court Of The Vth Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 438/2022
Between:
Kovvuri Subbareddy ...**Plaintiff**
AND
K.K.Venkateswara Sarma and another ...**Defendants**
TO:
D-1: Kothalanka Kumar Venkateswara Sarma, S/o. Surya Bhaskararao, Business, D.No. 36-9-20, Kothavari Street, Temple Street, Kakinada.
D-2: Kontheti Viswanatham, S/o. Venkata Subbarao, Business, Settibalija peta, Suryanagar, Turangi, Opp. Sathemmathalli Thadi, Kakinada Rural.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.27-01-2023 సంగరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మేడపాటి ధర్మారెడ్డి,
ఎ.యు.వి.స్వామి, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 99513 11812

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు చోట్ల శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇవి..

ఆలమూరు: జొన్నాడ, మండపేట ఆర్ అండ్ బి రహదారిపై మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద శనివారం వేకువజాము ఐదున్నర గంటలకు ప్రైవేట్ కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఆర్‌టిసి బస్సు ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్రేయపురం మండలం ర్యాలీ నుంచి ఆటో గ్రామానికి చెందిన బందనపాటి సతీష్, వేద చంద్రలు కూరగాయలను ఆటోలో వేసుకుని మండపేట రైతు బజారుకు తీసుకువెళ్లారు. తిరిగి స్వగ్రామం వస్తుండగా కొత్తూరు సెంటర్ సమీపంలో దుర్గమ్మ గుడి వద్ద ఆటోను, బస్సు ఢీకొంది. ఈ ఘటనలో బందనపాటి సతీష్ అక్కడికక్కడే మరణించాడు. మేర్ల చంద్రకు తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. మతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకుని పరిస్థితిని పరిశీలించి చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గోపాలపురం: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని జగన్నాథపురం శివారులో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో కోళ్ల ఫామ్ లో పనిచేస్తున్న వ్యక్తి శనివారం రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళ తున్నాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిపారు.ఈ రోడ్డు ప్రమాదంలో మానేపల్లి రామారావు అక్కడి కక్కడే మృతి చెందాడు.మతునిది స్వగ్రామం కుమారదేవం గ్రామం కొవ్వూరు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ కె.రామకృష్ణ తెలిపారు. శవ పంచనామా నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడున్నారు.

కొత్తూరు సెంటర్ వద్ద ఆటోను ఢీకొన్న బస్సు

జగన్నాథపురం-శివారులో జరిగిన ప్రమాదఘటన

మార్కెట్‌లోకి కియా కెఎ4 కారు

ప్రజాశక్తి -అమలాపురం

దేశంలో కారు తయారీదార్లలో ఒకటైన కియా ఇండియా సుస్థిరత్వాన్ని ప్రయాణం కొనసా గించి కెఎ4, లగ్జరీ ఆర్‌విని కూడా మార్కెట్ లో విడుదల చేసిందని మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ కియా ఇండియా మాలిక్ అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఇది అధునిక డిజైన్, ప్రపంచ స్థాయికి చెందిన భద్రత, నవ్యత అధునిక డ్రైవ్ డైనమిక్స్ సామర్థ్యాలను అందిస్తోందన్నారు. సరికొత్తఎలక్ట్రిక్ ఎస్‌యువి కాన్సెప్ట్ - ద కియా కాన్సెప్ట్ ఇవి9ను కూడా ఆటో ఎక్స్ పో 16వ ఎడిషన్ లో విడుదల చేసిందన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -కాట్రేనికోన

పల్లంకురులో ఓ ఇంటిలో పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న 10 మందిని పట్టుకున్నారు. వారి నుండి 9 సెల్ ఫోన్లు, మూడు బైకులు, రూ.51,410 నగదును స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామని శనివారం కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్ తీగలపై పాదులు తొలగించాలి

ప్రజాశక్తి -మండపేట

పట్టణంలోని ఎంపిడిఓ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలోని విద్యుత్ స్తంభానికి పాదులు నిండుగా అల్లుకున్నాయి. విద్యుత్ వైర్లకు పాదులు తీగలకు తాకితే వాటి ద్వారా విద్యుత్ ప్రవాహం రావచ్చని పలువురు చెబుతున్నారు. అయినప్పటికీ పాదుల తీగలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభంపైనా పాదులు

జనరల్ నోటీసు
మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 640/2022 ఇన్ ఓ.ఎస్.నెం. 251/2022
పిటీషనర్: సబ్బెల్లి వెంకట రామారెడ్డి, తండ్రి: తాతారెడ్డి, 47 సంగలు, హిందూ, వ్యవసాయం మరియు వ్యాపారం, డో.నెం. 2-29, మెయిన్‌రోడ్, వి.సావరం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి. ....వాది /పిటీషనరు
అండ్
1) పంపన రాము, తండ్రి: రామయ్య, 49 సంగలు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావరం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
2) పంపన సాయిరామ్ అలియాస్ సాయిబాబా, తండ్రి: రాము, 33 సంగలు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావరం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
3) పంపన సూరిబాబు, తండ్రి: రాము, 30 సంగలు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావరం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
4) పంపన శివకుమార్, తండ్రి: రాము, 26 సంగలు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావరం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి. ....ప్రతివాదు /రెస్పాండెంట్లు
Notice Under Section 53 of Transfar of Property Act
1 నుండి 4 ప్రతివాదులు లేటు శ్రీ గారికి ఇచ్చిన సుమారు 15 సంవత్సరాలు పైబడి ఉన్న దస్తావేజు ... పిటీషనర్ గారికి రావలసిన సొమ్మును ఎగ్గొట్టాలనే దురుద్దేశంతో ... విచారణకు ఈ నోటీసు. ది.19-01-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా మీ ప్లీడర్ ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానింపబడును.
SCHEDULE: East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub Registry, Vedurupaka Sivaru Savaram Gram Panchayat Area, Vedurupaka Sivaru Savaram Village in 1st Block, under Assessment No. 186, bearing D.No. 1-207/1, a RCC Building With Rakes Shed in 1st Floor, an extent of 104-5 Sq. Yards of site is bounded by: **East:** 28-06 feet Joint Way. **West:** 28-06 feet Site belongs to Dommeti Yedukondalu. **North:** 33-00 feet Joint Way width of 6-00 feet. **South:** 33-00 feet Site belongs to Dommeti Nagabhushanam.
In The above stated boundaries an extent of 104-5 Sq. Yards = 87-78 Sq. Meters of vacant site and a RCC building in ground floor and rakes shed in 1st floor, doors, door way, roof, electrical service, water ways, and all other easement rights there on.
వాయిదా తేదీ: 19-01-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
అనపర్తి, 12-01-2023.
టి.వి.నారాయణ రెడ్డి, పిటీషనరు / వాది తరుపు అడ్వకేట్, అనపర్తి. సెల్: 98494 84239

In The Court Of The IInd Additional Senior Civil Judge : Kakinada
I.A.No. 560/2022
in O.S.No. 22/2022
Between:
Nakka Srirama Murthy ...**Petitioner**
AND
Nakka Danayya and others ...**Respondents**
R-8: Karnasula Veera Govinda Raju, S/o. Muneswara Rao, D.No. 2-9/1, Gurajanapalli Village, Karapa Mandal, E.G.Dist.
R-9: Chinnari Chakram, S/o. Bulliyya, D.No. 4-59, Gurajanapalli Village, Karapa Mandal, E.G.Dist.
పై నెంబరు పిటీషన్‌లో ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.25-01-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పిలారు సుబ్రహ్మణ్యం,
వి.ఎస్.ఎం.రాజు, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 98483 33111

In The Court Of The Hon'bel Junior Civil Judge : Anaparthy
O.S.No. 238/2021
Between:
Kaki Surya Prakasarao ...**Plaintiff**
AND
Anasuri Srinu and another ...**Defendants**
TO:
D-1: Anasuri Srinu, S/o. Annavaram, age 34 Years, Business, D.No.7-153-2, Upparapeta, Rangapuram, Biccavolu Mandal, E.G.Dist.
D-2: Anasuri Bujji, W/o. Srinu, age 30 Years, Business, D.No.7-153-2, Upparapeta, Rangapuram, Biccavolu Mandal, E.G.Dist.
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.14-02-2023 సంగరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మేడపాటి ధర్మారెడ్డి,
ఎ.యు.వి.స్వామి, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 99513 11812

వేలం ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
ఇ.పి.నెం. 16/2020
ఓ.ఎస్.నెం. 86/2019
డిక్రీదార్: వుండవిల్లి వీరాంజనేయ చౌదరి ...డిక్రీ హోల్డర్
మరియు
గుల్లింకల సూర్యకాంతం వగైరాలు ...జె.డి.ఆర్స్
ఇందుమూలముగా పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు గ్రంధములో పై జె.డి.ఆర్స్ డిక్రీ బాకీ చెల్లించనందున డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారిచే ఈ క్రింది ఆస్తిని ది.31-01-2023వ తేదీనాడు ఉదయం 10:30 ని॥ నుండి పై కోర్టు వారిచే వేలం వేయబడును. కావలసిన వారు వచ్చి వేలంలో పాల్గొన వచ్చును.
షెడ్యూలు: కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చేరిన, మల్లేపల్లి ప్రాంతం గ్రామంలోని సర్వే నెం.286/2 లోని 0-98 సెంట్ల భూమికి హద్దులు:
తూర్పు: శివుడు అబ్బాయి గారి పొలం.
దక్షిణం: యర్రా వీర్రాజు గారి పొలం.
పడమర: గొరపాటి సుబ్బారావు గారి పొలం.
ఉత్తరం: శివుడు అబ్బాయి గారి పొలం.
సదరు హద్దుల మధ్య గల 0.98 సెంట్ల భూమికి దారి మార్గములు, నీటి వనరులు సమస్త ఈజుమెంట్ హక్కులతో సహా.
డి.హెచ్.ఆర్ విలువ : రూ.3,92,000-00
పేక వల్లి బాబు,
అడ్వకేటు, డోర్ నెం.3-11-70/ఎ, అంబేడ్కర్ భవన్ ఎదురుగా, మున్సిపల్ సెంటర్, పెద్దాపురం.
సెల్: 9948012322, 9494001975

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 20/2022
Between:
గణం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందూ, వయస్సు 38 సంగలు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వద్ద, కొత్తూరు గ్రామం, ఆలమూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా. ...పిటీషనర్/వాది
మరియు
చినిపిల్లి పైడినాయుడు, S/o. పోతు నాయుడు, హిందూ, వయస్సు 58 సంగలు, R/o. Door No. 5-9-29, తర్లాపేట, మండపేట, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు J.C.J.C. ...రెస్పాండెంట్/ప్రతివాది
పై దావా నందు ప్రతివాదిగా ఉన్న మీకు నిమిత్తం ... శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రాజమహేంద్రవరం
ది. 14-01-2023
శ్రీ మేడపాటి దేవి షణ్ముఖరెడ్డి, అడ్వకేట్, అనపర్తి
శ్రీ యరమాటి వీర్రాజు, అడ్వకేట్, ఆలమూరు.